కర్నూలు | నంద్యాల
వార్త
21 జూన్, 2024 శుక్రవారం పేజీలు 4

# మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడిన.. పోలీస్‌కానిస్టేబుల్‌పై కేసునమోదు

**పగిడ్యాల, జూన్ 20, ప్రభాతవార్త:** ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నెహ్రూనగర్‌లో శాంతిభద్రతలను దృష్టిలో వుంచుకుని ఈనెల 1వతేదీన బందో బస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రాత్రి వేళల్లో డూటీ నిర్వహించేవారు. అయితే పాఠశాలలో రాత్రి వేళల్లో దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాను మీ ఇంటికి వస్తాయనీ సమీప బంధువు కుమార్ కానిస్టేబుల్ ఫోన్‌చేసి

**పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌కు చెందిన వివాహిత మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడిన పోలీస్ కానిస్టేబుల్ ఈశ్వర్‌పై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ముచ్చుమర్రి ఎస్ఐ జయశేఖర్ తెలిపారు.**



చెపపడంతో 2వ తేదీ రాత్రి ఇంట్లోకి పోలీసుకానిస్టేబుల్‌ను ఆహ్వానిం చారు. రాత్రి కుమార్ ఇద్దరు నిద్రిస్తున్నారు. ఈనేపథ్యంలో కుమార్ గాఢనిద్రలో ఉండగా కానిస్టేబుల్ ఈశ్వర్ మిద్దెపైనుండి కిందికి దిగివచ్చి కుమార్ భార్యపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. దీంతో అమె కేకలు వేయడంతో కానిస్టేబుల్ పరారయ్యారు. అవమానం భరించలేక మహిళ పురుగుల మందు సేవించింది. చికిత్స నిమిత్తం అసుపత్రికి తరలిం చారు. కోలుకున్న మహిళ గురువారం ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీస్‌కానిస్టేబుల్ ఈశ్వర్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ జయశేఖర్ తెలిపారు.

# ఖరీఫ్..గట్టెక్కేనా..!?

## - మందగించిన నైరుతి... ఆందోళనలో అన్నదాతలు
## - మండలంలో 617 హెక్టార్లలో పంటల సాగు..



**పాములపాడు, జూన్ 20, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ రైతాంగానికి కష్టాలను మిగిస్తోంది. సీజన్ ప్రారంభంలో నైరుతి రుతుపవనాలు మందగించడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వరుణుడి జాడ కానరాక పోవడంతో కర్షకులు దిగాలు చెందుతున్నారు. అరుగాలం కష్టించి పండించే రైతాంగానికి ప్రతి యేటా నష్టాలు మిగులుతున్నాయి. పెట్టుబడులు భారంగా మారినా పంటలను సాగుచేస్తే చివరికి అప్పుల ఊబిలో కూరుకుపోయి కర్షకులు కష్టాల్లో కొట్టుమిట్టాడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సమృద్ధిగా కురువడంతో రైతన్నలు వివిధ పంటలను సాగుచేశారు. అయితే గత 10 రోజుల నుంచి వర్షాలు లేకపోవడంతో సాగుచేసిన పంటలు ఎండుబారుతున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో మండలంలో సాధారణ విస్తీర్ణం సాగు 8683 హెక్టార్లు కాగ, ఇప్పటివరకు 617 హెక్టార్‌లలో వివిధ పంటలను సాగుచేసినట్లు వ్యవసాయ అధికారుల గణాంకాలు వెల్లడిస్తు న్నాయి. మండలంలో వర్షాలు సకాలంలో లేకపోవడంతో సాగుచేసిన రైతాంగం ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డారు. మండలంలో 617 హెక్టార్‌లలో పంటల సాగు: ఖరీఫ్ సీజన్‌లో మండలంలోని వేంపెంట, బానకచర్ల, భానుముక్కల, పాములపాడు, యర్రగూడూరు, కంబాలపల్లి, ఇస్కాల, రుద్రవరం, మిట్టకందాల, మద్దూరు, చెలిమిల్ల తదితర గ్రామాల్లో 617 హెక్టార్‌లలో వివిధ పంటలను సాగుచేశారు. మొక్కజొన్న 560 హెక్టార్‌లు, కంది 4 హెక్టార్‌లు, పసుపు 4 హెక్టార్‌లు, పత్తి 24, సోయాబిన్ 25 హెక్టార్‌లలో పంటలను సాగుచేసినట్లు ఆధికారులు పేర్కొంటున్నారు. కాగ నైరుతి రుతుపవనాలు మందగించడంతో రైతన్నలు మేఘాలవైపు చూస్తు అందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా ఖరీఫ్ సీజన్ కష్టాల కడలి నుంచి గట్టెక్కిస్తుందా....లేదా కన్నీటినే మిగిలిస్తుందా...? అన్నది వేచిచూడాల్సిందే మరి.

# భగ్గుమంటున్న కూర'గాయాల' ధరలు..!




**"టమోట ఎరుపెక్కింది.. బెండ బెంగ పెట్టుకుంది.. బీరకాయ పీచు తీస్తోంది.. చెవులకాయ చెమట పట్టిస్తోంది..కాకర కాయచేదు ఎక్కింది.. వంకాయ జిలపెడుతోంది.. ఆలుగడ్డ అసలు దొరకనంటోంది.. చిక్కుడుకాయ చిక్కనంటోంది.. ముల్లంగి ముట్టొద్దు అంటోంది.. క్యారెట్ కనికరించనట్లుంది.. బీట్‌రూట్ రూట్ తెలియదంటోంది.. ఇక క్యాబేజి క్యాన్సిల్ అవుతోంది..ఉల్లి లొల్లి పెట్టి కన్నీరు తెప్పిస్తోంది.. పచ్చిమిర్చి మంట రేపుతోంది... దొండకాయ దొరకనంటోంది.. ఇలా కూరలు గాయాలులేపుతున్నాయి.. వంటిట్లో నిల్వ ఉండాల్సిన కూరగాయలు కూరలోకి రానంటుండడంతో మధ్య తరగతి సగటు జీవి ధరలు భగ్గుమంటుండడంతో కాయగూరలు కొనలేక అల్లాడిపోతున్నాడు.. సంచి తీసుకుని సంతకు వెళ్తే రూ.1000లకు కూడా సంచి నిండని వైనంతో సాటి మనిషి అతలాకుతలమవుతున్నాడు"..**



**కోసిగి, జూన్ 20, ప్రభాతవార్త** ఏం కొనేటట్టులేదు..ఏం తినేటట్టులేదు.. కూరగాయల ధర చూస్తుంటే రోజురోజుకు కొండెక్కుతోంది.. కిందకు దిగిరానంటోంది..నిన్న మొన్నటి దాకా ఓ మోస్తారులో ఉండే ధర నేడు చుక్కలను తాకింది.. మార్కెట్‌కు వెళ్లి కూరగాయలను చూస్తేనేసామాన్యుల గుండె గుబేలు మంటోంది..ఒక్కసారిగ రెండింతలు పెరగడంతో ఏం కొనలేకపోతున్నామని వినియోగదారులు అల్లాడిపోతున్నారు..మరోవైపు పప్పుదినుసుల ధరలు కూడా భగ్గుమంటు న్నాయి.. ఇక ఏ కూరగాయ కొనాలన్నా కిలో రూ.80కి పైనే ఉంటోంది.. ఇక ప్రైవేట్ వ్యాపారుల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు..ఎండకాలం పేరిట మరింత ధరలు వడ్డించి విక్రయిస్తున్నారు.. వర్షాభావ పరిస్థితుల కారణంగా 60 శాతం మంది రైతులు కూరగాయల సాగు చేపట్టలేదు.వర్షాభావ పరిస్థితులతో సాగు తగ్గి ధరలు పెరిగాయని వ్యాపారులు అంటున్నారు.. వంటింట ధరల మంట వంటింట్లో ఎలాంటి వంటకం చేయాలన్నా టమాట, పచ్చిమిర్చి తప్పనిసరిగా ఉండాలి.. రోజువారీ వాడకంలో కీలకమైన వీటిలో మిర్చి ధర ఘాటెక్కి స్తోంది.. ఏకంగా సెంచరీ దాటేసింది.. టమాటా ప్రస్తుతం రూ.80కి చేరింది.. దొండ, బెండ, బీర, కాకరకాయధరలు భారీగానే పెరిగాయి.. వంకాయ కూడా టమాటతో పోటిపడి రూ.70 కిలో పలుకుతోంది..ఇక క్యారెట్, బీన్స్, బీట్‌రూట్, చిక్కుడు ధరలు వందకు చేరువయ్యాయి.. ఒకవైపు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు పెరిగిన కూరగాయల ధరలు పెనుభారంగా మారాయి.. వాటిని కొనుగోలు చేయడం అటుంచితే ధరలు వింటేనే ఆందోళన చెందుతున్నారు.గతంలో కిలోల్లో కొనుగోలు చేసేవారు ఇప్పుడు పావు, అరకిలో లతో సరిపెట్టుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కూరగాయల ధరలు పెరగ డానికి ఎండల ప్రభావమే కారణమని మార్కె టింగ్ అధికారులు చెబుతున్నారు.. ఇక రైతు బజారుల్లోమార్కెట్‌లలో కూరగాయలు కొనడానికి వచ్చిన సామాన్య, మధ్య తరగతి



ప్రజలు ధరలు చూసి బెంబేలెత్తు తునా న్నరు.. ధరలు ఎలా ఉన్నా యంటే..టమాట మొదటి రకం కిలో రూ.80 నుంచి 90కు చేరగా, పచ్చిమిర్చి మాత్రం సెంచరీ కొట్టింది.. అంటే కిలో రూ.100కు అమ్ముతున్నారు.. బీట్‌రూట్ కిలో ధర 50 నుంచి 80కు, బంగాళా దుంపలు రూ. 50నుండి రూ.60కు చేరాయి.. ఉల్లిపాయలు లొల్లి పెట్టించి రూ.50లకు అమ్ముడుబోతున్నాయి.. గతంలో చవకగా లభించిన క్యాప్సికం కిలోధర రూ.55 నుంచి రూ.70లు క్యాబేజి కిలో 50 నుంచి 60లు, క్యాలీఫ్లవర్ రూ.40 పలుకుతోంది.. క్యారెట్ మాత్రంహైరేట్ అయి రూ.50నుంచి రూ.80లకు చేరి సామాన్యులకు చిక్కనం టోంది..దీనికి తోడు ఆకుకూరలు సైతం పెరిగి మోపెడు అవుతున్నాయి.. కొత్తిమీర, కరివేపాకు నుంచి గోంగూర, పాలకూర, తోటకూడ తదితర అన్నీ ధరలు పెరిగాయి..వంకాయ కిలో రూ.80కు చేరి ఎంతకు వంగనంటోంది.. పది నిమ్మకాలయలను ప్రస్తుతం రూ.70 నుంచి 90లకు అమ్మతునా న్నరు..

## బుడ్డా వెంగళరెడ్డి సిద్దాపురం..
## ఎత్తిపోతాల పెండింగ్ పనులు పూర్తి చేస్తా..!



**: 6వేల ఎకరాల సాగునీరు అందించేందుకు కృషి**
**: ఐదేళ్ళ వైసిపి పాలనలో అస్తవ్యస్తమైన ప్రాజెక్టు**
**: రైతులకు శాశ్విత పరిష్కారం.. సాగునీరు అందిస్తా**
**: కనీసం తూమ్‌లకు గ్రీస్ ఇవ్వని దౌర్బగ్య ప్రభుత్వం వైసిపి**
**: ఇరుగేషన్ అధికారులు త్వరలోనే సమగ్రనివేదిక అందించండి**
**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**

**ఆత్మకూరు జూన్20,ప్రభాతవార్త:** రైతులకు మూడు కారు పంటలకు సాగునీరు అందించి మెట్టభూము లను తడి భూములుగా సాగు చేసేందుకు టిడిపి ప్రభుత్వం అన్ని విదాలుగా ముందుకు వెళ్తాందని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బుడ్డా వెంగళరెడ్డి సిద్దాపురం చెరువు ఎత్తిపోతాల పెండింగ్ పనులను తెలుగు గంగా ఇరిగేషన్ అధికారులతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్న తూమ్, పెద్ద తూమ్‌తో పాటు ప్రాజెక్టు ప్రధాన కాల్వులు కట్ట పటిష్ట భద్రతపై పర్యవేక్షణ కొనసాగించారు. అనంత రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్ఏ మాట్లా డుతూ ఎన్నో సంవత్సరాల నుంచి రైతన్నలకు సాగునీరు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న సంద ర్భాలు ఆత్మకూరు ప్రాంత రైతన్న లకు దక్కిందని గుర్తు చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో 2018లో సిద్దాపురం ఎత్తిపోతాల పథకం పనులు పూర్తి చేసి ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారం భించి రైతులకు అంకితం చేయడం జరిగిందని మీడియా ముందు వెల్లడించారు. ఐదేళ్ళ వైసిపి పరిపాలన లో కనీసం బుడ్డా వెంగళరెడ్డి సిద్దాపురం చెరువు కట్ట ఎక్కి పరిశీలించిన పాపాన లేదని మండి పడ్డారు. కనీసం తూమ్‌లకు గ్రీస్‌కు డబ్బులు ఇవ్వని దౌర్భగ్యా ప్రభు త్వం వైసిపి అని కొనియ డారు. రైతన్నల కోసం మంచి చేస్తా నన్ని చెప్పిన పరిపాలన

2లో

# గుజరాత్ తరహాలో రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధిపరుస్తాం

## - రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఆహారశుద్ధిశాఖ మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, జూన్ 20, ప్రభాతవార్త:** పారిశ్రామిక వృద్ధిలో అత్యుత్తమ స్థానాన్ని పొందిన గుజరాత్ రాష్ట్రం తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య మరియు ఆహారశుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. గుజరాత్‌లో వున్న గిఫ్ట్ సిటి తరహాలో ఆంధ్ర ప్రదేశ్‌లో కూడ గిఫ్ట్ సిటీని ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామన్నారు. గురువారం వెలగపూడి సచివాలయం నాల్గవబ్లాక్‌లో రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య, ఆహారశుద్ధి శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలుచేపట్టారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పరిశ్రమల శాఖ అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తామన్నారు. తనను ఆశీర్వదించిన కర్నూలు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కర్నూలులోని ఇండస్ట్రీయల్ జోన్‌లో పరి శ్రమలు ఏర్పాటు అయ్యేలా కృషిచేస్తానన్నారు. కర్నూలు కేంద్రంగా పనిచేస్తున్న సంస్థలు ఎక్కడికి వెళ్లిపోవని ప్రజలు అందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వేదమంత్రోచ్ఛరణల మధ్య బాధ్యతలు చేపట్టిన మంత్రి టీజీ భరత్: గురువారం ఉదయం 9 గంటల సమయంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పరిశ్రమల, వాణిజ్య మరియు ఆహారశుద్ధిశాఖ మంత్రిగా టీజీ భరత్ బాధ్యతలు చేపట్టారు. అమరావతి సచివాలయం నాల్గవబ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆయన కేటాయించిన ఛాంబర్లో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఎంతో ఘనంగా రాష్ట్రమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు సతీసమేతంగా రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన ఆయనకు వేదపండితులు పూర్ణకుంభంతో అధికారులు, పుష్పగుచ్ఛలతో ఘనంగా స్వాగతం పలికారు. పండితుల వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా ఆభగవంతునికి శోడషోపచార పూజలు జరిపిన తదుపరి తమ సీట్లో అసీనులయ్యారు. రాష్ట్ర పరి శ్రమల కార్యదర్శి ఎన్‌డి యువరాజు, అదనపు సెక్రెటరీ మోహన్‌రావు, పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధిశాఖకు చెందిన పలువురు అధికారులు, ప్రముఖులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందిస్తు అభినందనలు తెలిపారు.

## కరువు బృందానికి పోటో ఎగ్జిబిషన్ చూపించిన కలెక్టరు

**నంద్యాల, జూన్ 20, ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్రంలో 2023-24 మద్యకాలంలో రబీలో ఏర్పడిన కరువు పరిస్థితిని కేంద్ర బృందానికి పోటో ఎగ్జిబిషన్ ద్వారా కలెక్టరు శ్రీనివాసులు వివరించారు.గురువారము నంద్యాల కలెక్టరు కార్యాయలంలో కరువు అంచనా కోసం వచ్చిన కేంద్రానికి జిల్లా కలెక్టరు శ్రీనివాసులు, జేసి రాహుల్‌కుమారెడ్డి కాన్ఫురెన్సు హాల్లో పోటో ఎగ్జిబిషన్ చూపించారు.ఇందులో ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల టీం సభుఏ ఓయలు డిపార్ట్మెంట్ అప్ ఎక్స్పెండెచర్ డైరెక్టరు చిన్మయపుండ్లిక్‌రావు, గాట్మెర్(ఐఏయస్)తాగు నీరు పారిశుద్యశాఖ డిప్యూమటి అడ్వైజర్ (పిహెచ్ఈ)అషిస్ పాండే కేంద్ర గ్రామీణాబివృందింద శాఖ సెక్రటరీ అరవింద్ కుమారు పోని తదితరులు ఉన్నారు. వీరంతా నంద్యాల జిల్లాలో భీముని పాడు, హరివరము, దొర్నిపాడు, గ్రామాల్లో పర్యటించడానికి సిద్దపడి రాగా ముందుగ నంద్యాలల్లో 2023-24 రబీ సీజల్లో నెలకొన్న కరువు పరిస్తితులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.



## అప్పల బాదలు తాళలేక..
# మహిళా రైతు.. ఆత్మహత్య

**కోడుమూరు,జూన్ 20, ప్రభాతవార్త :** అప్పుల బాదలు తాళలేక మహిళా రైతు బోయ లక్ష్మీదేవి (48) ఈ నెల 18వ తేది ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోడుమూరులో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కోడుమూరు పట్టణంలో బిసి కాలనీలో నివాసం ఉంటున్న బోయ కొండయ్య, భార్య బోయ లక్ష్మీదేవి అనే రైతు కుటుంబం వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. బోయ కొండయ్యకు వ్యవసాయంతో పాటు తాపి వర్కర్‌గా కూడా పనిచేసుకుంటూ కాలం గడుపుతున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉంది. కోడుమూరులో రెండు ఎకరాల స్వంత భూమితో పాటు మరో మూడు ఎకరాల భూమిని కౌలుకి తీసుకొని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత నాల్గేళ్లుగా వర్షాభావ పరిస్థితుల వల్ల సాగు చేసిన పత్తి,కందుల పంటలు చేతికి రాలేదు. ఇలా ప్రతి ఏటా పంటల సాగు కోసం చేస్తున్న పంటలకు పెట్టిన పెట్టుబడులు చేతికి రాలేదు. వీటి కోసం తెచ్చిన రూ. 6లక్షలు అప్పుల భారం మాత్రం మోయలేనంతగా పెరిగి పోయింది. ఈ ఏడాది కూడా పంటల సాగు కోసం పెట్టుబడులకు అప్పులు ఇచ్చే వారు లేక పోయినా అప్పులు ఇచ్చిన వారి నుంచి రోజు రోజుకి ఒత్తిడి పెరిగి పోయింది. ఈ విషయంపై ప్రతి రోజు భర్త కొండయ్య,భార్య బోయ లక్ష్మీదేవిలు పెరిగిన అప్పుల గురించి మనస్తాపనకు గురిచేసింది. ఈ బాదల గురించి మనస్తాపనకు చెందిన లక్ష్మీదేవి పురుగుల మందు సేవించి అపస్మారక స్థితికి చేరింది. దీనిని గమనించిన భర్త కొండయ్య స్థానికులు వెంట చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలి ంచారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెంది ంది. అనంతరం వైద్యులు శవానికి పోస్టు మార్టం నిర్వహించారు. ఈ విష యం తెలుసుకున్న కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. అప్పుల బాదలు తాళలేక మృతి చెందిన మహిళా రైతు బోయ లక్ష్మీకుటు ంబాన్ని ఆదుకోవాలని స్థానికులు రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరుతున్నారు.



# నిజాయితీ చాటుకున్న.. నిరుపేద మహిళ..!

## - దొరికిన బంగారు గొలుసు పోలీసులకు అప్పగింత
## - మహిళను ప్రత్యేకంగా అభినందించిన పోలీసులు

**మంత్రాలయం, జూన్ 20, ప్రభాతవార్త:** పక్కవాడి అస్తులను కూడా బలవంతంగా ఆక్రమించుకునే ఈ కాలంలో,ధనవంతుడి ఇంటిలోకి ఎలాదూరి లూటీ చేసి ధనవంతులు కావాలని ఆలోచించే ఈ కాలంలో,దోపిడీ,దొమ్మిచేసి రాత్రికి రాత్రే కోటీశ్వరులు ఎలా కావాలని ఆలోచించే ఈ కాలంలో ఇప్పటికీ సమాజంలో నిజాయితీ దాగిఉందని చాటిచెప్పింది ఓ నిరుపేద మహిళ.రెక్కాడితే డొక్కాడని ఆ మహిళ దొరికిన బంగారు గొలుసును ఎవరికీ తెలియకుండా ఇంటికితీసుకొని వెళ్ళవచ్చు.అయితే ఆ మహిళ అలా ఆలోచించలేదు.తనకు దొరికిన బంగారు గొలుసును స్థానిక పోలిస్ స్టేషన్‌లో అప్పగించి తనలో ఉన్న నిజాయితీని చాటుకొంది.నిరుపేద మహిళ నిజాయితీని స్థానిక పోలీసులు ప్రత్యేకంగా అభినందించారు.వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం,హైదరాబాద్ పట్టణానికి చెందిన సుమతి అనే శ్రీ రాఘవేంద్రస్వామి భక్తురాలు స్వామివారి దర్శనార్థమై గురువారం మంత్రాలయం వచ్చారు.దర్శనానికి వెళుతూ మెడలో ఉన్న సుమారు రూ.1.5 లక్షలు విలువగల బంగారు గొలుసు శ్రీమఠంలో జారి కిందపడిపోయింది.కొద్దిసేపటి తరువాత మహిళ మెడలో బంగారు గొలుసు పడిపోయినట్లు తెలుసుకొని స్థానిక పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.అదే సమయంలో మంత్రాలయం రాఘవేంద్రపురంలో నివాసం ఉంటున్న అక్కమ్మ అనే నిరుపేద మహిళకు బంగారు గొలుసు దొరకడంతో మహిళ తనకు దొరికిన బంగారు గొలుసును పోలిస్ స్టేషన్‌లో అప్పగించింది.బంగారు గొలుసు దొరకడంతోబాధిత మహిళా భక్తురాలికి బంగారు గొలుసును అప్పగించారు.తన స్వార్థానికి ఆలోచించకుండా నిజాయితీగా బంగారు గొలుసును పోలీసులకు అప్పగించిననిరుపేద మహిళను పోలీసులు ప్రత్యేకంగా అభినందించారు.దీంతో నిరుపేద మహిళ సమాజంలో నిజాయితీ ఇంకా బ్రతికే ఉందని నిరూపించింది.





# రబీలో కరువు పరిస్థితిపై కేంద్ర కరువు బృందం సమీక్ష



**నంద్యాల, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** 2023-24 రబీ సీజన్‌లో ఏర్పడిన కరువు పరిస్థితులను జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు కేంద్ర కరువు బృందానికి వివరించారు. గురువారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో కరువు పరిస్థితుల అధ్యాయంపై కేంద్ర కరువు బృందం వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కరువు పరిస్థితులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు ఇంటర్‌మినిస్ట్రియల్ సెంట్రల్ టీమ్ సభ్యులు డిపార్టుమెంట్ అఫ్ ఎక్స్పెండెచర్ డైరెక్టరు చిన్మయ పూండ్లిక్‌రావు గాట్మేర్ తాగునీరు పారిశుద్ధ్యశాఖ డిప్యూటి అడ్వయిజర్ పిహెచ్ఈ అసిస్‌పాండే కుమార్ సోనిలకు వివరించారు. జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు ఈసమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 2023-24 రబీకి సంబంధించి 13 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. 33 శాతం మించి అధిక పంట నష్టం 59,207 హెక్టార్‌లలో పప్పు శెనగ, మినుము, కంది, పొగాకు, జొన్న, మొక్కజొన్న తదితర పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. పంటసాగుచేసిన 58,011 మంది తీవ్రంగా నష్టపోయారని కలెక్టరు వివరించారు. 2023-24 వరకు సంబంధించి అక్టోబరు నుంచి మే నెల వరకు మైనస్ 21.14 శాతం వర్షపాతం తక్కువగా నమోదు అయిందన్నారు. భూగర్భ జలాలకు సంబంధించి 2023 మే నెలలో 6.84 మీటర్ల లోతులో ఉండగా నవంబర్ నాటికి 7.01 మీటర్లకు, మే 2024 నాటికి 11.42 మీటర్ల లోతుకు వెళ్లాయని కలెక్టరు వెల్లడించారు. భూగర్భ జలాలు ఎండిపోవడం కారణంగా నీటివనరులు లేక ట్యాంకర్ల ద్వారా నీటిని రవాణా చేశామన్నారు. రబీ 2023-24లో తీవ్ర కరువు పరిస్థితి కారణంగా జిల్లాలో 58,011 మంది రైతులకు సంబంధించి 59,207 హెక్టార్‌లకు ఎన్‌డిఆర్‌ఎఫ్ నిబంధనల ప్రకారం 57.30 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈసందర్భంగా పశుసంవర్ధకశాఖ అర్బన్ వాటర్ సప్లయి నష్టం వివరాలు పూర్తిగా తెలియజేశారు. ఉపాధి హామి కింద 100 రోజుల పనిదినాల కల్పన అదనంగా 50 రోజుల పనుల కల్పన తదితర అంశాలను వివరించారు. ఈసందర్భంగా ఇంటర్ మినిస్టియల్ సెంట్రల్ టీమ్ అధికారులు మాట్లాడుతూ కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో అధ్యాయనం చేసి తయారుచేసి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. రబీ 2023-24లో కరువు పరిస్థితిపై అరాతీస్తు వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూగర్భ జలాలు ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా సాగునీటి వివరాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామి పథకం కింద ఎంతమంది 100 రోజుల పని పూర్తిచేసుకున్నారు. గత ఐదు సంవత్సరాల్లో 100 రోజల పనిపూర్తిచేసిన మండలాలు ఎన్ని ఉన్నాయి. ఉపాధి హామి కింద అదనంగా మరో 50 రోజుల పనిదినాలు ఎక్కడెక్కడ కావాలని అడుగుతున్నారు. ఈసమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ, ఉద్యానశాఖ అధికారి నాగరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ఈ మనోహార్, భూగర్భజల శాఖ డిడి రఘురాం. డిఆర్వో మల్లిఖార్జునరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరమణయ్య, డ్వామా పిడి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య



**కొత్తపల్లి, జూన్20, ప్రభాతవార్త :** పురుగుల మందు తాగి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ(44) అతనికున్న 2ఎకరాలతో మరో 4ఎకరాలు కౌలుకు తీసుకోని వ్యవసాయం చేసేవాడు. గత 3 సంవత్సరాలుగా వరుసగా నష్టాలు రావాడంతో సుమారు రూ.10 లక్షల వరకు అప్పు చేశాడు. అప్పు ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురై గురువారం కొత్తపల్లి కి వెళ్లి వస్తాను అని చెప్పి కొత్తపల్లి సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. మతిస్థిమితం లేకుండా పడిపోయాడు. అదేసమయంలో కుటుంబసభ్యులు వెంకటరమణ చరవాణికి పోన్ చేయడంతో ఆ శబ్ధం విని పక్క పోలంలో ఉన్నవారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే కుటుంబ సభ్యులు అక్కడకి చేరుకొని కొత్తపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లెలోపే మృతిచెందాడు. మృతుడికి ముగ్గురు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య లక్ష్మిదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై బాబాఫకృద్దీన్ తెలిపారు.

## రెవెన్యూ వ్యవస్థ దేశానికే ప్రామాణికం

**కొత్తపల్లి, జూన్20, ప్రభాతవార్త :** రెవెన్యూ వ్యవస్థ దేశానికే ప్రామాణికంగా నిలిచి ఒదని డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ గ్రామస్థాయి నుంచి పూర్తి స్థాయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. రైతుల ప్రజల సమస్యలు, ఆన్లైన్ సమస్యలు భూ సమస్యలకు పరిష్కారానికి చూపించడం జరుగుతుందన్నారు. అందువల్ల ఈ వ్యవస్థ దేశానికే ప్రామాణికంగా నిలిచి ఒదన్నారు. ఈ కార్యక్రమంలో జునియర్ అసిస్టెంట్ సాయికుమార్ రెడ్డి వీఆర్వోలు ఆశోక్, బాబుమియ్యా, వేణు, మౌలాలి, లింగేశ్వర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు



**జూపాడుబంగ్లా, జూన్ 20 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం తహశీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధ్రువీకరణ పత్రాలతో సహ పలు అంశాల గురించి వివరించారు. దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు ఈస్ట్ ఇండియా పాలకులు 1786 జూన్ 20న బోర్డు ఏర్పాటు చేశారన్నారు. 238 ఏళ్ల తరువాత ఏపిలో రెవెన్యూ డే నిర్వహించుకోవడం విశేషమన్నారు. రెవెన్యూ సమస్యలు సకాలం పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు చంద్రశేఖర్, నాగన్న, ఆర్ఐ శ్రీరంగారెడ్డి, విఆర్ఓలు అల్లావుద్దీన్, మౌలాబాష, సాయిబాబ, ప్రవీణ్, మనోహార్, చంద్రశేఖర్ నాయుడు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిజిపిగా ద్వారకా తిరుమలరావు



**నంద్యాల, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక తెలుగు దేశం పార్టి బారీ ఘనవిజయం సొంతము చేసుకుని ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారము చేపి విదుల్లో చురుగ్గా పాలొ గ్గంటు చెకా చకెకా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో బాగంగా పోలీసు శాఖకు బాస్‌గా ఉన్న వ్యక్తిని వేరోక శాఖకు మారుస్తు డిజిపిగా ద్వారా తిరుమల్లరావును తీసుకున్నారు ఈయన గత ప్రభుత్వం హయాంలో అర్టిసి యండిగా పని చేస్తుండటగా అయనకు ఉన్నటుండి బాబునుండి పోన్ రావడముతో అక్కడికి చేరుకోగా డిజిపిగా చార్జి తీసుకోవాలని అదేశించారటా దీనితో అమయన వెంటను బాద్యతలు చేపట్టారు.

## బుడ్డా వెంగళరెడ్డి సిద్ధాపురం..
## ఎత్తిపోతాల పెండింగ్ పనులు పూర్తి చేస్తా..!

(మొదటి పేజీ తరువాయి ) :

ఇదేనా అని అధికారులకు కళ్ళకు కట్టిన్నట్లు చూపించారు. ప్రధాన కాల్వలు కట్ట ప్రతిష్ట, విద్యుత్ సరఫరా, పిల్లకాల్వల నిర్మాణం తదితర అంశాలపై అధికారులతో చర్చించి త్వరలోనే సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. రైతుల కోసం ఎంతో ప్రేమతో కట్టుకున్న ప్రాజెక్టును వైసిపి ప్రభుత్వం నీర్వీర్యం చేసిందని మండి పడ్డారు. కనీసం రైతుల పంట పొలాలకు సాగునీరు అందించే స్థితిలో లేనిప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని విమర్శించారు. మళ్లీ తిరిగి బుడ్డా వెంగళరెడ్డి సిద్దాపురం చెరువును అన్ని విదాలుగా అభివృద్ధి చేసి పర్యటకులకు మంచి కేంద్రంగా ఏర్పాటు చేసే విదంగా టిడిపి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు.

సిద్దాపురం చెరువు నుంచి ఐదు గ్రామాలకు 6వేల ఎకరాలకు సాగునీరు అందిస్తా.. ఎన్నో సంవత్సరాల నుంచి రైతులు ఇబ్బందులు పడుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకోని గత టిడిపి ప్రభుత్వంలో బుడ్డా వెంగళరెడ్డి సిద్దాపురం చెరువు ఎత్తి పోతాల పథకం నుంచి మండల పరిధిలోని ఐదు గ్రామాలు క్రిష్టాపురం, అమలాపురం, వెంకటాపురం, శ్రీపతిరావుపేట, ఇందిరేశ్వరంకు దాదాపుగా 6వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు గత ప్రభుత్వంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలు రావడంతో ఆ పనులు అలాగే పెండింగ్‌లో నిలచి పోయాయని గుర్తు చేశారు. టిడిపి అధికారంలోకి రావడంతో పారెస్టు ట్రెంచ్ కాల్వ వెంటా ప్రధాన కాల్వను ఏర్పాటు చేసి ఈ ఐదు గ్రామాల రైతన్నలు సాగు చేస్తున్న మెట్ట భూములను తడి భూములుగా సాగునీరు అందించేందుకు టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందని మీడియా ముందు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త బన్నూరు రామలింగారెడ్డి, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు జట్టి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, వెంకటాపురం సర్పంచ్ మహనంది రాజేంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సిద్దపల్లి మాజీ సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, సిద్దాపురం టిడిపి నాయకులు ఎస్తేరు, నాగేశ్వరరావు, ఎస్ఎన్‌తాండ నాయకులు బుద్దా నాయక్, వెంకటేశ్వరనాయక్, ఎమార్పిఎస్ జిల్లా నాయకులు కాటేపోగు దరగయ్య, మాలమహనాడు రాష్ట్ర నాయకులు మల్లే ఏలిషా, తెలుగు ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులు, గ్రామీణ ప్రాంత రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదతరులు పాల్గోన్నారు.

## అవుకులో రెవిన్యూ దినోత్సవం
## -డిటి ప్రసాద్‌బాబు

**అవుకు, జూన్ 20, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ దినోత్సవాన్ని డిప్యూటి తహాశీల్దార్ ప్రసాద్‌బాబు అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా డిటి మాట్లాడుతూ రెవిన్యూశాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు, నీటి పన్నుతో సహా పలు అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పదవీ విరమణ చేసిన రెవిన్యూ ఉద్యోగులను ఈసందర్భంగా స్మరించుకున్నారు. ప్రతిసంవత్సరం జూన్ 20న రెవిన్యూ దినోత్సవాన్ని జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో విఆర్ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరీకి జన్మదిన శుభాకాంక్షలు



**కర్నూలు హాస్పిటల్, జూన్20, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీ,,శే,, నందమూరి తారకరామారావు ముద్దుల తనయ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరమ్మని ఎమ్మెల్సీ బిటి నాయుడు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సతీమణిగా ఉన్నప్పటికి ఏ రోజు ప్రజల మధ్యకు రాని నారా భువనేశ్వరమ్మ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలతో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడంతో ఎంతో మంది చంద్రబాబు అభిమానులు, మనోవేధనకు, అవేశాలకు లోనై గుండెపలి మృతిచెందారు. తన కుటుంబం కోసం, తన భర్త కోసం ఎంతో మంది ప్రాణాలు కోల్పోతే అలాంటి కుటుంబాలకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో నిజం గెలవాలంటూ మరణించిన ప్రతి కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థికసాయం అందించి వారికి అండగా ఉంటామని ప్రజల మధ్యకు నారా భువనేశ్వరమ్మ రావడం జరిగిందన్నారు. ఎన్‌టిఆర్ ట్రస్ట్‌ద్వారా ఎంతో మంది నిరుపేద అభాగ్యుల పిల్లల కోసం ఎన్‌టిఆర్ మోడల్ స్కూల్ ద్వారా విద్యను అభ్యసించి వారి ఉన్నతికి కృషిచేసిన మహానీయురాలు నారా భువనేశ్వరీ అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతుడు వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రజాసేవకు పాటుపడేవిధంగా ఆశీర్వదించాలని ఆ భగవంతుని కోరారు.

## యోగ క్రీడాభివృద్ధికి పాటుపడుతాం
## - జిల్లాక్రీడల అభివద్ధి అధికారి భూపతిరావు




**కర్నూలు హాస్పిటల్, జూన్ 20, ప్రభాతవార్త:** ప్రతిభగల యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యోగ సంఘం డిఎస్ఏ కర్నూలు ఎల్లప్పుడు సిద్దంగా ఉంటుందని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, జాతీయ యోగ సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని యోగా హాల్ నందు కర్నూలు జిల్లా నుంచి జాతీయస్థాయి పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రొతాహకంగా జిల్లా యోగ సంఘం తరుపున ట్రాక్‌సూట్లను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా జిల్లాలో 100కి పైగా క్రీడాకారులు పాల్గొని సత్తా చాటారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి, జిల్లా యోగ సంఘం ప్రతినిధులు డా.ముంతాజ్‌బేగం, విజయ్‌కుమార్, లోకేష్, శ్రీనివాసులు, చిన్నసుంకన్న, ఈశ్వర్‌నాయుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ మారుతీశంకర్‌కు జైలుశిక్ష జరిమానా



**నందికొట్కూరు, జూన్ 20, ప్రభాతవార్త :** 2015వ సంవత్సరానికి సంబంధించిన కేసులో సీఐ మారుతీశంకర్‌కు సంవత్సరం పాటు జైలుశిక్ష, పదివేల రూపాయల జరిమానాను విధిస్తూ గురువారం నందికొట్కూరు జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ దివ్య తీర్పునిచ్చారు. ఈ కేసునకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ముచ్చుమర్రి పోలీసుస్టేషన్‌లో మారుతీశంకర్ ఎస్ఐగా పని చేస్తున్న సమయంలో పగిడ్యాల మండలం గణపురం గ్రామానికి చెందిన నరేంద్రనాథరెడ్డి ఎస్ఐ తనపై దాడి చేయడంతో పాటు అక్రమ కేసు బనాయించాడని హైకోర్టులో ప్రేవేట్ కంప్లైట్ చేశాడు. ఈ మేరకు ఈకేసులో నేడు మెజిస్ట్రేట్ ఈ తీర్పు వెలువరించారు.

## పాములపాడులో రెవిన్యూ దినోత్సవం

**పాములపాడు, జూన్ 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాములపాడు తహాశీల్దార్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహాశీల్దార్ వెంకటరమణ, డిప్యూటి తహాశీల్దార్ పఠాన్‌బాబులు రెవిన్యూ దినోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూశాఖ అందిస్తున్న సేవలను ప్రజలకు సత్వరమే చేరవేయాలని సూచించారు. ప్రభుత్వంలో రెవిన్యూశాఖనే కీలకమన్నారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్ భాస్కర్, ఆర్ఐ సుజాత, విఆర్ఓలు పాల్గొన్నారు.

## విద్యతోనే గిరిజనుల అభివృద్ధి



**కర్నూలు హాస్పిటల్, జూన్ 20, ప్రభాతవార్త:** విద్యతోనే గిరిజనుల అభివృద్ధి జరుగుతుందని అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాముఖ్యం ఇస్తుందని మరియు గిరిజనుల అభివృద్ధికి జిల్లా అధికారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని ఏపీ స్టేట్‌కమిషన్ ఫర్ షెడ్యూల్‌ట్రైబ్స్ సభ్యులు వడిత్యా శంకర్ నాయకులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానికస్టేట్ గేస్ట్‌హౌస్‌లో ఏపీ స్టేట్ కమిషన్ షెడ్యూల్ ట్రైబ్స్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ మనరాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి గిరిజనులను అభివృద్ధి పథంలో నడిపించడం చేస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో గిరిజనులకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పదువులు ఖాళీగా చాల ఉన్నాయని వాటిని వెంటనే భర్తీచేయాల్సిందిగా వారికి రావాల్సిన ప్రమోషన్లను వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిందిగా గిరిజన గ్రామాల్లో ఉపాధి హామి పనులు పక్కాగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కు కల్పించాలని గిరిజనులు కోరుకుంటున్నారని తెలిపారు. కమిటీ సభ్యునిగా నాకు అందిన గిరిజనుల విజ్ఞాపనలను కలెక్టరు, ఎస్టీ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ దృష్టికి తీసుకెల్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈసమావేశానికి గిరిజన ప్రజాసమైఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్‌లు పాల్గొన్నారు.

## ఐదు మంది పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

**బేతంచెర్ల ,జూన్ 20, ప్రభాతవార్త:** పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీలో జరిగిన గొడవలో ఐదు మంది పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసినట్లు సీఐ ప్రీతమ్‌రెడ్డి గురువారం తెలిపారు. వివరాల మేరకు దుర్గాపేటకు చెందిన కానాల పుల్లయ్య, శివకుమార్, నవీన్‌లను హనుమాన్‌నగర్‌కు చెందిన తిమ్మయ్య, మద్దిలేటి, మరో ముగ్గురు కులం పేరుతో దూషించి దాడి చేశారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ,ఎస్టీ కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

## మొక్కలు పెంచి పర్యావరణాన్ని
## కాపాడుకుందాం - ఎమ్మెల్యే



**చాగలమర్రి ,జూన్ 20, ప్రభాతవార్త:** మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుదామని ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీసెల్ స్పోక్ పర్సన్ సల్ల నాగరాజు యాదవ్ ఎమ్మెల్యేకు మొక్కను అందజేసి శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వర్షాభావ పరిస్థితులు వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలంటే మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. తమ దగ్గరకు వచ్చే నాయకులు, కార్యకర్తలు బోకేలు, పూలదండలు కన్నా మొక్కలు తీసుకుని నాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు, టైలర్ అమీర్, వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి, అబ్దుల్లా, ధనుంజయుడు, కామిశెట్టి రమేష్, శంకర్ సుబ్బారావు, బీసీ సంఘం నాయకులు లక్ష్మినారాయణ గౌడ్, టైలర్ బాషా, కసినేని ఓబులేసు, రామతీర్థం, సుధాకర్‌రెడ్డి, చిన్ని కృష్ణయ్య, పి.నాగరాజు, వెంకటయ్య, చోటు, ఫరూక్, మహబూబ్ పీరా, నాగార్జున, నరేంద్ర, అబ్దుల్ సమద్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**చాగలమర్రి ,జూన్ 20, ప్రభాతవార్త:** ప్రతి రోజు యోగా సాధన చేయడం వల్ల రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల తెలిపారు. గురువారం స్థానిక కస్తూర్బా గురుకుల పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పీడీ నిర్మల మాట్లాడుతూ యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమవుతాయన్నారు. ప్రతిఒక్కరు ప్రతి రోజు ఒక గంటపాటు యోగా చేయాలని పిలుపునిచ్చారు. భారతీయ యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో తేజస్విని, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుశీల, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్తీ మందులు అమ్మితే చర్యలు తప్పవు



**చాగలమర్రి ,జూన్ 20, ప్రభాతవార్త:** మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల యజమానులు కల్తీ మందులు అమ్మితే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రమైన చాగలమర్రిలోని లక్ష్మిపద్మావతి, న్యూ ఎసీవీ ఏజెన్సీస్, లక్ష్మివెంకటేశ్వర ట్రేడర్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఆయన తనిఖీ చేసి షాపుల్లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణదారులు ఎరువులు, పురుగుల మందులను రైతులకు అమ్మినప్పుడు వారికి బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ప్రతి డీలర్ తమ దగ్గర నిల్వ ఉంచిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు తప్పకుండా సరైన బిల్లులు వారి వద్ద ఉంచుకోవాలన్నారు. ఎవరైనా నకిలీవి అమ్మినట్లు తెలితే వారి పైన చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఆయన వెంట వ్యవసాయ సిబ్బంది, లక్ష్మిపద్మావతి ట్రేడర్స్ ప్రొప్రైటర్ ఆదవేణి రవి తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి ; సెబ్ సీఐ

**ఆదోనిటౌన్, జూన్20, ప్రభాతవార్త;** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆదోని సెబ్ సీఐ విన్నీలత సూచించారు. ఈ మేరకు గురువారం మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవాల్లో భాగంగా పట్టణంలోని అక్షర జూనియర్ కాలేజీలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు బానిసలై జీవితాలను విద్యార్థులు నాశనం చేసుకోరాదన్నారు. బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. మద్యం, నాటుసారా, గుట్కా లాంటి వాటికి జోలికి వెళ్లరాదని, విద్యార్థులకు ఎదగడానికి జీవితంలో మంచి భవిష్యత్ ఉన్నదన్నారు. ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 22న ఆర్ట్స్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్

**ఆదోనిలీగల్, జూన్20, ప్రభాతవార్త;** ఈనెల 22వ తేదీన ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 6వ సెమిస్టర్ చదువుతున్న, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థినీ, విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ ఉంటాయని ప్రిన్సిపాల్ మురళీమోహన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ అల్‌సెక్ టెక్నాలజీ వారు నిర్వహించే ఈ క్యాంపస్ సెలెక్షన్‌లలో బెంగళూరు, చెన్నైలో పనిచేసేందుకు ఎంపిక చేస్తారని, కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ మరియు టెక్నికల్ సపోర్టు ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఎంపిక జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను
## కలిసి ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ



**ఆళ్లగడ్డ, జూన్ 20, ప్రభాతవార్త:** ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌ను గురువారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, యువ నాయకులు భూమా విఖ్యాత్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ నియోజకవర్గంలోని పలు సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడంతో సమస్యలు పరిష్కరించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని ఆయన హామి ఇచ్చారు.

## కుందూనది బ్రిడ్జి పనులను పరిశీలించిన
## టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల స్థానిక నందమూరినగర్‌కు పోయే రోడ్డులో నిర్మాణంలో ఉన్న కుందూ బ్రిడ్జిని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ వారి బృందంతో పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2017లో కుందూ నది బ్రిడ్జిపై శంఖుస్థాపన చేసి పనులు మొదలుపట్టారని కానీ గత ఐదుసంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతోపట్టించుకోకపోవడం ఇన్ని సంవత్సరాలు అయినా బ్రిడ్జి నిర్మాణం కాలేదన్నారు. గత ఐదు సంవత్సరాలుగా మూడు కాంట్రాక్టర్లను మారినా నిర్మాణం పూర్తికాలేదంటూ గత ఎమ్మెల్యే పనితీరు అర్థం అవుతుందన్నారు. ఈబ్రిడ్జి నిర్మాణం వల్ల 30 గ్రామాల ప్రజల రాకపోలు సులభతరం అవుతుందని ప్రజలకు ఇంత అవసరమైన బ్రిడ్జి నిర్మాణం వలస నాయకులు గాలికివదిలేశారని కానీ ఇప్పుడు స్థానికుడైన ఎన్ఎండి ఫరూక్ నాయకత్వంలో బ్రిడ్జి నిర్మాణం అతిత్వరలోపూర్తి చేస్తామన్నారు. అనంతరం బ్రిడ్జి కాంట్రాక్టర్‌తో మాట్లాడి అడ్డంకులను అడిగి తెలుసుకున్నారు. ఈసమస్యలు మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తిచేస్తామని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం కోసం అవసరమైతే తమ కుటుంబానికిచెందిన భూములను సైతం ప్రభుత్వానికి అందిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు భారీగా పాల్గొన్నారు.

# నీట్ పరీక్షపై జరుగుతున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి




**ఆదోని,జూన్ 20,ప్రభాతవార్త :** నీట్ పరీక్షపై జరుగుతున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు గౌస్,శ్రీనివాసులు అన్నారు. నీట్ పరీక్షలు మరల నిర్వహించాలని,భాదిత విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో గురువారం పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టిఏ)ను రద్దు చేయాలన్నారు. ఎన్టిఏ ఆద్వర్యంలో నీట్,నెట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై తక్షణమే న్యాయ విచారణ జరిపించాలన్నారు. నీట్‌యూజీ 2024 ఫలితాల్లో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రంలో ఏడుగురు విద్యార్థులకు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ రావడం,వారందరికి 720/720 మార్కులు రావడంతో ఎన్నో అనుమానాలు వస్తున్నాయన్నారు. అదే సెంటర్‌లో ఎగ్జామ్ రాసిన జాన్వీ అనే విద్యార్థిని 179ప్రశ్నలను అటెంప్ట్ చేయగా అందులో 163కరెక్ట్ అయ్యాయని ఆమెకు 636మార్కులు రావాలి కానీ 720/720ఎలా వచ్చాయంటూ ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని ఎంతో మంది విద్యార్థులకు సాధ్యం కాని విధంగా 718,719మార్కులు వచ్చాయని (+4,-1)విధానాన్ని నీట్ ఎగ్జామ్‌లో ఫాలో అవుతారు. అలా చూసుకుంటే 718,719మార్కులు ఎలా సాధ్యమని నెట్టింట ప్రశ్నలు లేవనెత్తుతున్నాయన్నారు. ఈ నీట్ పరీక్ష వివాదంపై ఎన్టిఏ వివరణ ఇస్తూ పరీక్ష సమయంలో కోల్పోయినట్లు నివేదించిన అభ్యర్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వడం వల్ల 718,719 మార్కులు వచ్చాయని, ఒక ప్రశ్నకు రెండు సరైన సమాధానాలు వున్నాయి అందువల్ల రెండు ఆప్షన్లు సరైనవిగా ప్రకటించి 44మంది అభ్యర్థుల మార్కులు 715నుండి 720కి పెరిగాయని వివరించిందన్నారు. కానీ కొంతమంది విద్యార్థులకు 100పైగా గ్రేస్ మార్కులు కలిపారని కేంద్రప్రభుత్వం విద్యవికేంద్రీకరణలో భాగంగా నీట్ పరీక్షను తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. తక్షణమే ఎన్టిఏ నిర్వహించిన పరీక్షలన్నింటిపై విచారణ జరిపించాలన్నారు. పరీక్ష నిర్వహణలో వైఫల్యం చెందినందుకు ఈ ఏజెన్సీని రద్దు చేయాలని వారు కోరారు.

## పగిడ్యాల తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా రెవెన్యూదినోత్సవం



**పగిడ్యాల, జూన్ 20,ప్రభాతవార్త :** పగిడ్యాల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారతదేశానికి స్వాతంత్ర్యరాకముందు ఈస్ట్ఇండియా పాలకులు 1786 జూన్ 20వతేదీన రెవెన్యూబోర్డును ఏర్పాటు చేశారు. ఆబోర్డు ఏర్పాటైయింది జూన్ 20వతేదీన, ఇప్పటికీ 238 సంవత్సరాల అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సంవత్సరం జూన్ 20వతేదీన రెవెన్యూ దినోత్సవం నిర్వహించాలనీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ పరిధిలో ఉత్సవాలు నిర్వహించాలనీ వెల్లడించడంతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రెవెన్యూశాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు భూవ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణపత్రాలు నీటిపన్నుతో సహా పలుఅంశాలపై అవగాహన కల్పించాలనీ రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది.పదవీ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను సన్మానించాలనీ సూచిస్తూ (జిఓ ఎంఎస్ నెం.81) విడుదల చేసింది. దీంతో గురువారం రెవెన్యూదినోత్సవం సందర్భగా డిప్యూటీ తహశీల్దార్ జి. రవికుమార్ ఆధ్వర్యంలో జి.వి. నాగేశ్వరరావు, మండల సర్వేర్ పి.శ్రీనివాసులు, ఆర్ఐ ఇన్‌చార్జ్ జి.చంద్రమౌళి.విఆర్ఓ ఎన్.భగవాన్‌దాసు, తలారి మధుసూధన్ కార్యాలయ సిబ్బంది దుశ్శాలువాలు కప్పిపూలమాలలువేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామ రెవన్యూ సహాయకులు, గ్రామ సర్వేర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకులను కలిసిన వెలుగు సిబ్బంది



**నందవరం, జూన్ 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరంలో వెలుగు ఏపీఎం వీరన్న, కార్యాలయ సిబ్బది దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజరావు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మాధవరావు దేశాయ్, జిల్లా ఉపాధ్యక్షుల నాగరాజు గౌడ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పుష్పవతిలను కలిసి తెలుగుదేశం పార్టీ గెలుపొందిన సందర్భంగా ఆయన ఆశాఖ తరుపున అభినందనలు తెలిపారు. గురువారం ఆయన స్వగృహానికి వెళ్లి శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి కొన్ని ఇబ్బందులున్నాయని ఆయనకు విన్నవించారు. స్పందిచిన ఆయన మీకు ఎలాంటి సమస్యలున్నా స్థానిక ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తామని వారికి హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో వెలుగు కార్యాలయ సిబ్బంది సిసిలు, జనార్ధన్, షబాన గ్రామైక్యసంఘం సహాయకులు శారదాదేవి, ఆనంద్, భాగ్యమ్మ, ఆదిలక్ష్మి, సురేష్, త్రివేణి, గాయత్రి, నాగరత్నమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు పడి దెబ్బతిన్న పైప్‌లైన్



**ఆదోని,జూన్ 20,ప్రభాతవార్త :** బసాపురం రిజర్వాయర్ నుండి పంపింగ్ ద్వారా రాంజల ఫిల్టరేషన్ ప్లాంటునకు వచ్చు ప్రాంతంలో 600ఎంఎం డై సిఎల్ పైప్‌లైన్ మీద భారీ చెట్టు పడి పైప్‌లైన్ పూర్తిగా దెబ్బతిందని మున్సిపల్ కమీషనర్ రామచంద్రరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైప్‌లైన్ దెబ్బతినడంతో మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ మరమత్తులు చేపట్టారన్నారు. కావున రాంజల ఫిల్టరేషన్ ప్లాంట్ నుండి తాగునీరు సరఫరా అందించే వార్డులు 1వ వార్డు నుండి 17వ వార్డు,27,28,29,30,31,33, 40,41,42వ వార్డు ప్రజలకు తాగునీరు అందించే సమయం కన్నా 24గంటల నుండి 36గంటలు ఆలస్యమవుతుందని దీనిని ప్రజలు గమనించాలన్నారు. ప్రజలకు తాగునీరు అందించే విషయంలో అసౌకర్యానికి చింతిస్తున్నామన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు,జూన్20,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)గురువారంనాడు శ్రీధర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ హైదరబాద్ వారిచే స ంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ క్యాక్రమంలో గణేశపంచరత్నం,ఆనందతాండవం, కాలబైరవాష్టకం,శివతాండవం,మహిషాసురమర్దిని పలు అష్టకాలకు,గీతాలకు పి.నాగశ్రీ,నందిని, భవిక,హర్షిత, దీక్షిత,వైష్ణవి,కుసుమ తదితరులు నృత్య ప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## చదువుకున్న యువకులు పదిమందికి ఉపాది చూపించాలి

**నంద్యాల, జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి :** చదువుకున్న ప్రతి ఒక్కరు ప్రభుత ్వం మీద అదార పడకుండా సొంతగా ఎదిగి ఇతరులకు ఉపాది చూపించాలని న్యాయ, మైనార్టిసంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. నందా ్యల పట్టణంలో యూనిక్ అండ నైస్ రెస్టారెంటునేఉ మంత్రి గురువారము ప్రారంబించారు. ఈ సందర్భముగాద మంత్రి రంగాచ, వంశీకృష్ణ లాగ ప్రతి ఒక్కరు చేతనైన చిన్న చిన్న పరిశ్రమలను నెలకోల్పకోవాలని చెప్పారు.



## పగిడ్యాల ఏపిమోడల్‌స్కూల్‌కు విరాళంగా ప్రింటర్‌ను అందజేసిన లక్ష్మాపురం దాత



**పగిడ్యాల, జూన్ 20, ప్రభాతవార్త :** పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్‌లో ప్రింటర్ లేనందున సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రింటర్ లేని కారణంగా సమస్యతో సతమతమైపోతున్నామనీ మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీల తండ్రి నంద్యాల నాగభూణగౌడుకుప్రిన్సిపాల్ సుజన వివరించారు. దీంతో ఆయన చెప్పిన వెంటనే స్పందించిన రూ. 25,000లు విలువచేసే ప్రింటర్‌ను పాఠశాలకు విరాళంగా గురువారం ప్రిన్సిపాల్ సుజనకు అందజేశారు. ఈ సందర్భగా నంద్యాల నాగభూషణగౌడు మాట్లాడుతూ పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్‌లో చదివిన 10వతరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థులు మండల స్థాయిలో టాఫర్‌గా నిలవడం చాలా సంతోషమనా న్నరు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు బంగారు బాట వేస్తున్న ప్రిన్సిపాల్ సుజన, పాఠశాల అధ్యాపకబృందం అభినందనీయులన్నారు.ఈలాంటి సరస్వతీ నిలయానికి ఉడతాభక్తిగా తనకు తోచిన విధంగా రూ. 25,000లు విలువచేసే ప్రింటర్‌ను అందజేయడం తనకు ఆనందంగా వుందనీ నంద్యాల నాగభూషణగౌడు అన్నారు. మోడల్‌స్కూల్‌కు ప్రింటర్‌ను అందజేసిన నాగభూషణగౌడును ప్రిన్సిపాల్ సుజన, పాఠశాల అధ్యాపకబృందం అభినందించారు.

## రాజీనామాలు చేశారు...జీవనోపాధి కోల్పోయారు..

### -ప్రశ్నార్థకంగా 123 మంది వాలంటీర్ల భవిష్యత్తు



**పాములపాడు, జూన్ 20, ప్రభాతవార్త :** గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఇంటివద్దకే చేర్చాలన్న ఉద్దేశంతో 50 ఇళ్ళకు ఒక వాలంటీర్‌ను గత ప్రభుత్వం నియమించింది. గ్రామ వాలంటీర్లకు రూ.5 వేలు గౌరవవేతనాన్ని ఇస్తు విధుల్లోకి తీసుకుంది. అయితే ఎన్నికల సమయంలో గ్రామ వాలంటీర్లు ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండాలని ఎన్నికల కమిషన్ అదేశాలు జారీచేసింది. దీంతో అప్పటి కొందరు నాయకులు పలువురి వాలంటీర్లచే రాజీనామాలు చేయించారు. వాలంటీర్లు రాజీనామాలు చేయడంతో ప్రస్తుతం జీవనోపాధిని కోల్పోయారు. మండలంలోని 13 గ్రామ పంచాయితీల్లో 211 మంది వాలంటీర్లను నియమించగా అందులో 123 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. ప్రస్తుతం 91 మంది వాలంటీర్‌లు రాజీనామాలు చేయకుండా అలాగే ఉన్నారు. ఉపాధి కోల్పోయామని తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని గురువారం రాజీనామాలు చేసిన వానాల గ్రామ వాలంటర్‌లు మండల పరిషత్ కార్యాలయ ఏఓ కరుణసాగర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో రాజీనామాలు చేసిన వాలంటీర్ల పరిస్థితి అయోమయంగా మారింది. మండలంలో 123 మంది వాలంటీర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడంతో వారిని తిరిగి విధుల్లోకి తీసుకుంటారా...? లేదా అన్న సంగ్దితత నెలకొంది.

## కొలిమిగుండ్లలో ఘనంగా రెవిన్యూ దినోత్సవం



**కొలిమిగుండ్ల, జూన్ 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొలిమిగుండ్ల తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ దినోత్సవం ఘనంగ నిర్వహించారు. రెవిన్యూ డే సందర్భంగా తహశీల్దార్ సునీతాబాయిని తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, విఆర్‌ఓలు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఈరోజు రెవిన్యూ డిపార్టుమెంట్‌ను ఏర్పాటు చేసిన రోజని ఆమె ఈసందర్భంగా తెలియజేశారు. అందువల్ల ప్రతి సంవత ్సరం రెవిన్యూ దినోత్సవం జరుపుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఏఎస్ఓ భాస్కర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, విఆర్ఓలు పి ప్రసాద్‌రెడ్డి, సత్యమయ్య, టిడిపి మండల ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడులు



**ఆదోని,జూన్ 20,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దపెండేకల్ గ్రామంలో పేకాట స్థావరంపై దాడులు చేసినట్లు డిఎస్పీ శివనారాయణ స్వామి గురువారం విలేకర్లకు తెలిపారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు రాబడిన సమాచారంతో డిఎస్పీ శివనారాయణ స్వామి స్వీయ పర్యవేక్షణలో పట్టణ,రూరల్ సిఐలు తేజమూర్తి,గోపి,నరసింహరాజు,నిరంజన్ రెడ్డి,సబ్ డివిజన్ ఎస్ఐలు మధుసూదన్,నరేంద్ర,చిన్న పీరయ్య,శ్రీనివాసులు,ఎర్రిస్వామి సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 17మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.93,530లు,నాలుగు మోటార్ సైకిళ్లు,13సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మిగతా ఆరుమంది పారిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్కా,పేకాట,అక్రమ మద్యం రవాణా తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిపోయిన ఆరుమందిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రెవెన్యూ దినోత్సవం



**తుగ్గలి,జూన్ 20,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ షర్మిల ఆద్వర్యంలో రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ దినోత్సవానుద్దేశించి తహశీల్దార్ షర్మిల మాట్లాడుతూ ప్రతి ఏటా జూన్ మాసంలో 20వ తేదీన రెవెన్యూ దినోత్సవాన్ని(రెవెన్యూ డే) జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు ఈస్ట్ ఇండియా పాలకులు 1786జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ బోర్డు ఏర్పాటైన 238ఏళ్ల తర్వాత ఏపిలో రెవెన్యూ డే జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. రెవెన్యూ డే సందర్భంగా రెవెన్యూ శాఖలో ప్రజలకు అందిస్తున్న సేవలు భూ వ్యవహారాలు,కుల దృవీకరణ పత్రాలతో పాటు మరిన్ని సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రెవెన్యూ శాఖలో తమ విధులు,సేవల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచి పదవీ విరమణ పొందిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సీతారాముడుకి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అలాగే మండలంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు కృషి చేసిన తహశీల్దార్ షర్మిలాకు రెవెన్యూ బృందం పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్‌రెడ్డి,మండల సర్వేయర్ గాదిలింగప్ప,సీనియర్ అసిస్టెంట్ రాముడు,విఆర్ఓల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేంద్ర,విఆర్ఓలు వెంకట్‌రాముడు,కాశీ రంగస్వామి,రెహమాన్,రంగన్న,నాగలక్ష్మి,లక్ష్మితో పాటు విఆర్‌ఏలు,విలేజ్ సర్వేయర్లుతో పాటు మరింతమంది పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఒకే విద్యాబోధన సూచికను అమలు చేయాలి



**నందవరం, జూన్ 20, ప్రభాతవార్త:** ఆం ధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో ఒకేరకమైన విద్యాబోధన సూచికను ఏర్పాటు చేయాలని యూటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె ఎల్లప్ప డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన నందవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేశారు. దీనిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధీనంలో నడుస్తున్న అన్ని పాఠశాలల్లో స్టేట్, సెంట్రల్ అను వేరు వేరు విద్యాబోధన సూచికను తీసివేసి ఒకేరకమైన విద్యాబోధన సూచికను తీసుకురావాలన్నారు. వివిధ విద్యాబోధన సూచిక పేరుతో ప్రభుత్వాలు విద్యారంగంలో ప్రయోగాలుచేస్తు వుంటూ పోతే విద్యార్థుల్లో గందరగోళం ఏర్పడుతుందని ఉపాధ్యాయులకు కూడ విద్యార్థులకు విద్య ఎలా అభ్యసించాలో తెలియక అయోమయ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు విద్యాబోధన సూచికపై చొరవ చూపించాలన్నారు. ఈకార్యక్రమంలో యస్ పరమేష్, పి మద్దయ్య, యం నరసన్న, ప్రసాద్, సూర్యనారాయణ శెట్టి, సూర్యనారాయణ, శేఖరప్ప, హనీఫ్, ఎం ఉమాదేవి, లక్ష్మి కళ, పార్వతిదేవి, కేశవయ్య, ఈరన్న, రామకృష్ణ, ధర్మన్న, కె విజయలక్ష్మి, కోటేశ్వరచారి, పరిమళ, శాంతల తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓను సన్మానించిన ఎంబిబిఎస్ విద్యార్థిని



**పత్తికొండ,జూన్ 20,ప్రభాతవార్త :** ఆర్డీఓ రామలక్ష్మిని ఎంబిబిఎస్ విద్యార్థిని ఎస్ఎం పర్విన్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సన్మానించింది. పత్తికొండ నియోజకవర్గంలో ఎన్నికల అధికారిగా మొదటిసారిగా ఆర్డీఓగా భాద్యతలు చేపట్టి ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేసిన ఆర్డీఓ రామలక్ష్మికి ఆమె కృతజ్ఞ తలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నందుకు ఆర్డీఓను సన్మానించినట్లు ఎంబిబిఎస్ విద్యార్థిని ఎస్ఎం పర్విన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జి ఇబ్రహీం,హఫీజ్,జుబేర్,అహ్మద్ భాష తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్20,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోస ం శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకోని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పూజ లు నిర్వహించబడ్డాయి.ప్రతి గురువారం దేవస్థానం(సర్కారిసేవగా)ఈ కైం కర్యం జరిపించబడింది.ఈ పజ కార్యక్ర మం నిరి ్వఘ్నంగా జరిగేందుకు ముందు గా మహగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతా భిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు,మహేశ్వరులు,ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయులు వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపసు ్స చేసారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## టెక్నికల్ అసిస్టెంట్స్ కమిటీ ఎన్నిక



**ఆదోని రూరల్,జూన్ 20,ప్రభాతవార్త :** ఆదోని డివిజన్-జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్ఆర్ఈజిఎస్)లో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్స్ కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది. కమిటీలో అధ్యక్షులుగా యు తిరుమలేష్,ఉపాధ్యక్షుడుగా యమ్ ఆనంద్,సెక్రటరీగా జ్ఞానయ్య,ట్రెజరరీగా సువర్ణలత,జాయింట్ సెక్రటరీగా ఉసేనిలను ఎన్నుకోవడం జరిగింది. 9మండలాలకు సంబంధించిన టెక్నికల్ అసిస్టెంట్స్‌ను ఎన్నుకున్నారు. అలాగే గౌరవ సలహాదారులుగా సి గిడ్డయ్య,ఎస్ఎండి బషీర్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా రెవెన్యూ డే



**పత్తికొండ,జూన్ 20,ప్రభాతవార్త :** రెవెన్యూ దినోత్సవాన్ని పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మాధవరావు ఆద్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి హాజరయ్యారు. ప్రభుత్వం జూన్ 20వ తేదీన రెవెన్యూ డేగా గుర్తించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు పటేల్,సాగర్‌రెడ్డి,కేశన్న, పులికొండ, రవి కుమార్,లక్ష్మీకాంత్‌రెడ్డి,రామాంజనేయులు,అక్కమ్మ,విఆర్ఏలు షరీఫ్,ఫక్రుద్దీన్,లింగన్న ,బ్రహ్మయ్య, నాగేష్, దస్తగిరి,రెవెన్యూ సిబ్బంది,ఆర్ఐలు పాల్గొన్నారు.

